సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మండలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ధర్మారం మండల సర్వసభ్య సమావేశం

ధర్మారం, జనవరి 27: తనకు రాజకీయంగా జన్మనిచ్చిన ధర్మారం మండలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మారం మండల పరిషత్‌లో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి లక్ష్మణ్‌కుమార్, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ఎంపీడీవో భీమ జయశీల, తహసీల్దార్ రజితతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో అసంపూర్తి పనులు పూర్తి చేయించి బిల్లులు చెల్లించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు చేశారు. సభలో మిషన్ భగీరథ నీరు లీకేజీలపై చర్చ జరగ్గా మరమ్మతుకు డీఎంఎఫ్‌టీ ద్వారా నిధులు కేటాయిస్తానని, అంచనాలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని నాన్ కమాండ్ ఏరియా గ్రామాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని, నంది మేడారం రిజర్వాయర్ ద్వారా ఎడమ, కుడి కాల్వలు పూర్తి చేయించాలని ధర్మారం సర్పంచ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పూస్కూరు జితేందర్‌రావు కోరారు. తొలిసారి మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన లక్ష్మణ్ కుమార్‌ను ఎంపీపీ, ఎంపీడీవోల ఆధ్వర్యంలో సభ్యులు సన్మానించారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ మాట్లాడుతూ కరోనా కాలంలో సర్పంచులు అందించిన సేవలను ప్రస్తుతించారు. అనంతరం సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, జడ్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాముద్దీన్, ఎండీ రఫి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పూస్కూరు జితేందర్ రావు, మిట్ట తిరుపతి ఉన్నారు.

'మత్తు పదార్థాలతో భవిష్యత్ అంధకారం'

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 27 : మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్ అంధకారమవుతుందని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఐబీకాలనీలోని స్పెక్ట్రా పాఠశాలలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి న్యాయమూర్తి అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇక్కడ లీగల్ సోషల్ వలంటీర్ శంకర్, హెచ్ఎం సాయిలీల, సీనియర్ న్యాయవాది అమరేందర్‌రావు తదితరులు ఉన్నారు.

WANTED PROs
We are hiring PROs to endorse the real subject, the true need of students.
Salary + Incentives
Rs.40000/- Sal. : 40 Admissions
Rs.50000/- Sal. : 50 Admissions
SRI SAASTRA
JUNIOR COLLEGE, HYDERABAD
Principal : Dosada Shivani
Ph :8500003437

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
★I, VADLURI SRILATHA, W/o. Raju, R/o. 5-89, Potlapally, Husnabad, Siddipet, T.S. have Changed My Name as BONAGIRI SRILATHA, W/o. Raju.
NT-311501

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కాలువ పనుల పర్యవేక్షణ

జ్యోతినగర్ (రామగుండం), జనవరి 27: రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో రూ.40 లక్షలతో చేపట్టిన ప్రధాన కాలువ నిర్మాణ పనులను శనివారం 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ పర్యవేక్షించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను కార్పొరేటర్ కోరారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

జ్యోతినగర్, జనవరి 27: ఎన్టీపీసీలోని దుర్గయ్యపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఎన్టీపీసీలోని యూపీఎల్ సంస్థ ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసింది. పాఠశాలలో 7,8 తరగతులకు చెందిన 25 మంది బాలికలకు సైకిళ్లను అందజేశారు. ఇక్కడ యూపీఎల్ రెసిడెంట్ మేనేజర్ దీపక్ సహాయ్, కైలాస్, ప్రసాద్, ఆశిష్‌శర్మ, రవీందర్, పవన్, హెచ్ఎం రాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

సాగునీటి విడుదల

మంథని రూరల్, జనవరి 27 : మంథని మండల ఎల్లాస్‌పూర్ పంచాయతీ పరిధిలోని శాస్త్రులపల్లిలో పెద్ద చెరువుకు ఎస్సారెస్పీ నుంచి విడుదల చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేయగా శనివారం అధికారులు నీటిని విడుదల చేశారు. ఇక్కడ సర్పంచ్ సదానందం, రైతులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికుడికి నివాళి

కోల్‌సిటీ, జనవరి 27 : సింగరేణిలో 20 యేళ్లుగా పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. 33వ డివిజన్ వాసులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు దినేశ్, మేదరి శ్రీనివాస్, ప్రసాద్, నరేశ్, శ్రీను, అశోక్, వేణు, రవికిరణ్, జశ్వంత్, చింటు, రాము, మహేందర్, రేవంత్, నిఖిల్, రాకేశ్ ఉన్నారు.

ఇసుక లారీల తనిఖీ

మంథని, జనవరి 27: మంథని, ముత్తారం ఇసుక క్వారీల నుంచి రవాణా అవుతున్న ఇసుక లారీలు, టిప్పర్లను టీఎస్ఎండీసీ అధికారులు తనిఖీ చేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచీరాజుపల్లి వద్ద శనివారం రాత్రి మాటు వేసిన టీఎస్ఎండీసీ ఎస్ఆర్‌వోలు రాజ్‌కుమార్, అరవింద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. లారీ వే బిల్లులతోపాటు ఇతర పత్రాలను పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే ఇవి చేపట్టినట్లు వారు వివరించారు.

అప్పలబాధతో యువకుడి ఆత్మహత్య

సుల్తానాబాద్, జనవరి 27 : అప్పుల బాధతో పట్టణంలోని గడిమహాల్‌కు చెందిన రాహిల్ (30) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం మొబైల్ షాప్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రాహిల్ ఈనెల 5న అప్పుల బాధతో గడ్డిమందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు గమనించి దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు. మోతాదుకు మించి గడ్డి మందు తాగడంతో శరీరంలోని అవయవాలు విఫలమయ్యాయని తెలిపారు. స్థానికులు తలా కొంత జమ చేసి వైద్య ఖర్చులకు అందించారు. రాహిల్‌కు భార్య సానియా, చెల్లి నిషాత్ ఉన్నారు. భార్య గర్భిణి. చెల్లి నిషాత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 27: రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. రామగుండం ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు డ్రైవర్లకు నిబంధలపై అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ ఉదయ్‌కుమార్, యూనియన్ నాయకులు ఉన్నారు.

సింగరేణి, ఎన్టీపీసీలదే జాతర బాధ్యత

- రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్‌ఠాకూర్
- 'బల్లియా'లో అధికారులతో సమావేశం

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, జనవరి 27: గోదావరిఖని గోదావరి నది వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ బాధ్యత సింగరేణి, ఎన్టీపీసీలదేనని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. భక్తులకు శాశ్వత సౌకర్యాలు కల్పించాలని నిర్దేశించారు. రామగుండం బల్లియా ఆఫీసులో శనివారం ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్‌కో, ట్రాన్స్‌కో, పోలీస్, కార్పొరేషన్ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు 6 లక్షల మంది భక్తులు రానున్నందునా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఖర్చులను పరిశ్రమలే భరించాలన్నారు. పుష్కర ఘాట్లను శుభ్రం చేయాలని, పార్కింగ్‌కు స్థలం కేటాయించాలన్నారు. మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు నిర్మించాలన్నారు. ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతరలో నిరంతరం కరెంట్ అందిస్తామన్నారు. సింగరేణి జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సమ్మక్క జాతర నిర్వహణకు అన్ని విధాలుగా సంస్థ తరపున సహకరిస్తామని హామీ ఇచ్చారు. కాగా, సమావేశం రెండు గంటలు ఆలస్యంగా మొదలు కావడంతో కొందరు కార్పొరేటర్లు అసహనం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఎమ్మెల్యే రాగా, గోదావరి నది హిందూ శ్మశాన వాటికలోని డప్పు కళాకారులు నిరసన తెలిపారు. 4 నెలల్లో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇక్కడ మేయర్ అనిల్ కుమార్, సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్, కమిషనర్ నాగేశ్వర్, తహసీల్దార్ కుమారస్వామి ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కోల్‌సిటీ, జనవరి 27 : రామగుండం నగర పాలక సంస్థ 7వ డివిజన్ ఉదయ్ నగర్‌లో కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ ప్రగతిలో భాగంగా రూ.20లక్షల నిధులతో చేపట్టనున్న ఓపెన్ డ్రైనేజీ, స్లాబ్ కల్వర్టుల పనులకు శనివారం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ భూమిపూజ చేశారు. ఇక్కడ మేయర్ అనిల్ కుమార్ , కమిషనర్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ స్వామి, ప్రజలు పాల్గొన్నారు.

దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

గోదావరిఖని, జనవరి 27: తాజొద్దీన్ బాబా జన్మదినం సందర్భంగా సప్తగిరి కాలనీలోని దర్గాలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చాదర్ కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 27: 2024 పీఆర్టీయూ క్యాలెండర్‌ను శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ ఆవిష్కరించారు. ఇక్కడ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ స్వామి, పీఆర్టీయూ అధ్యక్షుడు సురేశ్, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పాలనలో ఆదర్శంగా పంచాయతీలు

- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్
- సర్పంచులకు సన్మానం

సర్పంచులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జనవరి 27 : కేసీఆర్ పాలనలో అభివృద్ధికి చిరునామాగా మార్చి పంచాయతీలను దేశానికే ఆదర్శంగా నిలిపారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శనివా రం గోదావరిఖనిలో అంతర్గాం, పాలకుర్తి మండలాల బీఆర్ఎస్ సర్పంచులను మాజీ ఎమ్మెల్యే అభినందించారు. ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో పల్లెప్రగతి కార్యక్రమం తీసుకొని వైకుంఠ ధామం డంప్‌యార్డు, పల్లెప్రకృతి వనాలు, చెత్త సేకరణకు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి పల్లెను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గ్రామాలన్నీ అభివృద్ధిలో పయనించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారని చెప్పారు. తెలంగాణ సాధించిన మహా ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో మనమందరం ప్రజాప్రతినిధులుగా పని చేయడం అదృష్టమన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి చేసినా మనం చెప్పుకోకపోవడంతోనే పార్టీకి నష్టం జరిగిందన్నారు. సర్పంచ్‌లు రాబోయే కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించాల ని సూచించారు. ఈనెల 31న సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు సర్పంచులను స్పెషల్ పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ అండగా ఉంటుందని చెప్పా రు. రాబోయే కాలంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అందరూ కేసీఆర్ నాయకత్వంలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆముల నారాయణ, నాయకులు కౌశిక హరి, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి, సర్పంచులు ధరణి రాజేశ్, బాదరవేన స్వామి, బండారి ప్రవీణ్, తుంగపిండి సతీశ్, మేరుగు పోచం, గమ్ముల రవీందర్, పసూల నాగలక్ష్మి, భాస్కర్, వెంకటమ్మ, నూకరాజు, కొల్లూరి సత్య, సతీశ్, సందెల దివ్య మల్లయ్య, కోల లత, రావుల శారద, సాగర్, కొప్పు పుష్పలత, రాజేశం, కోండ్ర చంద్రం, దేవమ్మ, రాములు, ఎంపీటీసీ శరణ్య, మధూకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సదాశయ సేవలను విస్తృత పర్చాలి

కమాన్‌పూర్, జనవరి 27 : ఆదర్శ నగర్‌లోని సానా రామకృష్ణారెడ్డి గార్డెన్‌లో సదాశయ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన ఫౌండేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. గౌరవాధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేశ్, మారెల్లి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు భీష్మాచారి కవిత, చంద్రమౌళి, అనంత రాములు, కేఎస్ వాసు, శంకర్, రాజమౌళి, 70 మంది హాజరయ్యారు.కాగా, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడిగా టీ శ్రవణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శిగా లింగమూర్తి, గౌరవాధ్యక్షులుగా సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులుగా నూక రమేశ్, సలహాదారులుగా మారెల్లి రాజిరెడ్డి, టెక్నికల్ సలహాదారులుగా దీటి వెంకటస్వామి, కార్యదర్శిగా భీష్మాచారి, మీడియా కార్యదర్శిగా కేఎస్వాసు, ప్రచార కార్యదర్శిగా రాంరెడ్డిని ఎన్నుకున్నారు. జిల్లా ముఖ్య బాధ్యులను కూడా ఇదే సమావేశంలో ఎన్నుకున్నారు.

మల్టీజోన్‌లో 25మంది సీఐలు బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 27: మల్టీజోన్ పరిధిలో 25మంది సీఐలకు బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యా యి. ఈమేరకు శనివారం మల్టీజోన్ 2 ఇన్‌చార్జి జోన్ 1 ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ తరుణ్‌జోషి ఆదేశాలు జారీ చేశారు. గోదావరిఖని టూటౌన్ సీఐ ఎస్‌డీ అప్జలొద్దీన్‌ను బెల్లంపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు, బెల్లంపల్లి రూరల్‌లో ఉన్న ఎస్ రాజ్‌కుమార్‌ను రామగుం డం టాస్క్‌ఫోర్స్1లో ఎగ్జైట్ వెయింటింగ్‌కు, ఎంజెడ్ 1 కార్యాలయంలో అటాచ్‌గా ఉన్న కే రామచందర్‌రావును సీసీఎస్3కి, సీసీఎస్3లో ఉన్న ఎన్ దేవయ్యను బెల్లంపల్లి వన్‌టౌన్‌కు, బెల్లంపల్లి 1లో ఉన్న ఆర్ బానుసిలాల్‌ను శ్రీరాంపూర్ సర్కిల్‌కు, శ్రీరాంపూర్ సర్కిల్‌లో ఉన్న జీ రమేశ్‌బాబును రామగుం డం సీఎస్‌బీ4కు, సీఎస్‌బీ4 రామగుండంలో ఉన్న డీ రాజనర్సయ్యను ఐజీపీ ఎంజెడ్1 కార్యాలయంకు రిపోర్టు, పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ 2లో ఉన్న డీ సుధాకర్‌ను చెన్నూర్ రూరల్‌కు, చెన్నూర్ రూరల్‌లో ఉన్న సీహెచ్ విద్యాసాగర్‌ను ఎంజెడ్ 1 కార్యాలయానికి రిపోర్టు, సీసీఎస్ రాజన్న సిరిసిల్లలో ఉన్న కే రవీందర్‌ను చెన్నూర్ టౌన్‌కు, చెన్నూర్ టౌన్‌లో ఉన్న ఎస్ వాసుదేవరావును ఐజీపీ ఎంజెడ్ 1కార్యాలయంకు రిపోర్టు, పీసీఆర్ అదిలాబాద్ అటాచ్డ్ టూ రోడ్ సెఫ్టీ వింగ్ హైదరాబాద్‌లో ఉన్న బీ రవిని మందమర్రి స ర్కిల్‌కు, మందమర్రి సర్కిల్‌లో ఉన్న జీ మహేందర్‌రెడ్డిని ఐజీపీ ఎంజెడ్ 1 కార్యాలయానికి రిపోర్టు, లక్షెట్‌పేట సర్కిల్‌లో ఉన్న ఆర్ క్రిష్ణను పెద్దపల్లి సర్కిల్‌కు, పెద్దపల్లి సర్కిల్‌లో ఉన్న బీ అనిల్‌ను ఐజీపీ ఎంజెడ్ 1 కార్యాలయానికి రిపోర్టు, సీసీఆర్‌బీ రామగుండం అండ్ స్టాండ్ ట్రాన్స్‌ఫర్ టూ ఎంజెడ్ 1లో ఉన్న ఆకుల అశోక్‌ను మంచిర్యాల్ రూరల్ సర్కిల్‌కు, మంచిర్యాల్ రూరల్ సర్కిల్‌లో ఉన్న టీ సంజీవ్‌ను ఐజీపీ ఎంజెడ్ 1 కార్యాలయానికి రిపోర్టు, గోదావరిఖని వన్‌టౌన్‌లో ఉన్న ఎస్ ప్రసాద్‌రావును గోదావరిఖని టూటౌన్‌కు, అక్కడ ఉన్న సూరం వేణుగోపాల్‌ను ఐజీపీ ఎంజెడ్ 1లో రిపోర్టు, ట్రాఫిక్ పీఎస్ రా మగుండంలో ఉన్న టీ ప్రవీణ్‌కుమార్‌ను రామగుండం సర్కిల్‌కు, అక్కడ ఉన్న వై చంద్రశేఖర్ గౌడ్‌ను ఐజీపీ ఎంజెడ్ 1కార్యాలయానికి రిపోర్టు, నమ్మూర్ సర్కిల్ అండ్ స్టాండ్ ట్రాన్స్‌ఫర్ టూ ఎంజెడ్1లో ఉన్న కే ప్రేమ్ కుమార్‌ను సీఎస్‌బీ 2 మంచిర్యాల్‌కు, సీఎస్‌బీ 2 మంచిర్యాల్‌లో ఉన్న ఎం రాజును ఐజీపీ ఎంజెడ్1 కార్యాలయానికి రిపోర్టు, సైబర్ క్రైమ్ 2 పెద్దపల్లి ఉన్న పీ రాజేంద్రప్రసాద్‌ను ఐజీపీ ఎంజెడ్ 1కు రిపోర్టు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుక

కేక్ కట్ చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని, జనవరి 27 : టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ1 కేంద్ర కార్యాలయంలో టీబీజీకేఎస్ జెండాను యూనియన్ ఉపాధ్యక్షుడు నూనె కొంరయ్య ఆవిష్కరించారు. ఆర్జీ1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ ఆధ్వర్యంలో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్లపల్లి రవి, వెంకటేశ్, కార్యదర్శులు కుశనపల్లి శంకర్, మల్లారెడ్డి, ఫిట్ సెక్రటరీలు మల్లయ్య, తిరుపతి, సాయికృష్ణ, సురేందర్, చెల్కలపల్లి శ్రీనివాస్, శంకర్, నూతి రాజ్‌కుమార్, అంజయ్య, కళాధర్ రెడ్డి, గండ్ర రా జు, భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, తిరుపతిలున్నారు. అలాగే, టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలు కేంద్ర కోశాధికారి వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఆర్జీ1 సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో వేడుకలు జరిగాయి. ఫిట్ సెక్రటరీ పులిపాక శంకర్ ముఖ్య అతిథిగా, బ్రాంచి కార్యదర్శి మల్లారెడ్డి, సూపర్‌వైజర్ అశోక్ పూలదండ వేశారు. కార్యక్రమంలో కేంద్ర కోశాధికారి, వెంకటేశ్, నర్సయ్య, రామ్మూర్తి, రామాంజనం సతీశ్, రాజు, ప్రవాంత్, అశోక్, శ్రీనివాస్, చంద్రమౌళి, బాబురావు, రాజ్‌కుమార్, నాగరాజు తదితరులున్నారు.

నూతన కార్యవర్గం

సుల్తానాబాద్, జనవరి 27 : సుల్తానాబాద్ మండల రైస్‌మిల్ గుమస్తాల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం సుల్తానాబాద్‌లో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎరవెల్లి ముత్యం రావు, అధ్యక్షుడిగా రెండోసారి మాతంగి రాజమల్లు, కార్యదర్శిగా బాలకృష్ణను ఎన్నుకోగా, కోషాధికారిగా కందునూని భగవాన్, గౌరవ సలహాదారుడిగా జాకీర్, వేగోలం శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కొమురయ్య, వేగోశం అనిల్, కార్యదర్శులుగా రవి, ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా రాజేశ్, కురుమ శ్రీనివాస్, శ్రీశైలం, ప్రశాంత్‌రావు, అనిల్, శంకర్, సదయ్య, రాజ్‌కుమార్, సంతోష్, గౌతం, రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా మహేశ్‌ను సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు, జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య సమక్ష్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ముగిసిన ఫీర్ పహాడ్ బాబా ఉర్సు

రామగిరి జనవరి 27 : బేగంపేట ఫీర్ పహాడ్‌లో గల సయ్యదునా ఫీర్ పహాడ్ బాబా ఉర్సు శనివారం ముగిసింది. మూడు రోజులుగా ఈ వేడుకలు ప్రారంభం కాగా మొదటి రోజు గుసుల్ షరీఫ్, రెండో రోజు సందల్ షరీఫ్ మూడోరోజు ఉర్సు షరీఫ్, దర్గా వద్ద జరిగిన జాతరతో ఈ ఉత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇక్కడ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, బేగంపేట సర్పంచ్ పద్మ శంకర్, ఎంపీటీసీ కుమార స్వామి పాల్గొని ప్రత్యేక పార్థనలు చేశారు.

తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

కోల్‌సిటీ, జనవరి 27 : హజరత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి చందల్, బాబా పల్లకీ సేవ ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం బాబా దర్బార్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

దూడను చిరుత చంపిన ఘటనలో రూ.12 వేల పరిహారం

ధర్మారం, జనవరి 27: కొత్తపల్లి గ్రామంలో చిరుత లేగ దూడను చంపి తిన్న సంఘటనలో రైతుకు అటవీ శాఖ నుంచి నష్ట పరిహారం అందజేశారు. గ్రామానికి చెందిన అజ్మీరా మోతీలాల్ నాయక్‌కు చెందిన లేగ దూడను గ్రామ శివారులోని తన పొలం వద్ద కట్టేసి ఉంచగా 2023 ఆగస్టు 21 రాత్రి చిరుతపులి దానిని గుట్టలోకి లాక్కెల్లి చంపితింది. లేగదూడ కళేబరాన్ని పరిశీలించిన అటవీ శాఖ అధికారులు చిరుతపులి చంపితిన్నట్లుగా నిర్ధారించి నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీంతో లేగ దూడకు నష్ట పరిహారంగా రూ.12 వేల సొమ్ము అటవీ శాఖ నుంచి రావడంతో రైతు మోతీలాల్ నాయక్ బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు ధర్మారం ఫారెస్ట్ డిప్యూటీ రేంజి అధికారి స్వాతి తెలిపారు.

'ఉప్పరపల్లి'ని అభివృద్ధి చేస్తా

ఓదెల, జనవరి 27: ఉప్పరపల్లి గ్రామాన్ని ఐదేళ్లలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణా రావు తెలిపారు. శనివారం ఉప్పరపల్లిలో సీడీపీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న ఎస్‌సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ పల్లె ఓదెలు, ఎంపీటీసీ గోపు లావణ్య–నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ ఏనుగుల సదయ్య, నాయకులు మూల ప్రేంసాగర్‌రెడ్డి, గుండేటి మధు, సత్యం, రాంరాజు, సుమన్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

ఓదెల, జనవరి 27: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు శనివారం పరామర్శించారు. కొలనూర్‌లో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదవ సంఘ నాయకుడు బావు ఎల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరిపురంలో కొండపల్కల రాములు, కేశవపూర్‌లో లక్ష్మి మృతి చెందగా ఆయా కుటుంబాలను పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ